# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

## తెలంగాణ జిల్లాలు

బుధవారం, 24 జనవరి, 2024

పేజీలు - 4


## ప్రజా భవన్‌లో సుభాష్ చంద్రబోస్ జయంతి



వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) జి. శ్రీనివాస్ యాదవ్ జగత్ పల్లి జనవరి 24: వనపర్తి పట్టణంలోని ప్రజా భవన్ (ఎమ్మెల్యే క్యాంపు)లో మంగళవారం భారత స్వాతంత్ర సమర యోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతిని ఘనంగా నిర్వహించారు.

వివరాలు 2 లో



## పెండింగ్ పనులను సత్వరమే.. పరిష్కరించాలి

### ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)జనవరి 23: పట్టణ కేంద్రంలో ఉన్న తొర్రూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో, తొర్రూరు మున్సిపల్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలు అంశాలపై, పలు సమస్యలపై ఈ సమావేశంలో చర్చించారు.

వివరాలు 3 లో

## పారదర్శకంగా పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు ప్రత్యేక యాప్

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



2

వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) జనవరి 24: రాబోయే పార్లమెంట్ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించి ప్రలోభాలను అరికట్టేందుకు కేంద్ర ఎన్నికల కమిషన్ ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్ మొబైల్ యాప్ ను మరింత ఆదునికరించినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు.



వివరాలు 2 లో

# బాలికల బాధ్యతేలా.?





**కామంతో కళ్ళు నెత్తికెక్కిన వాచ్‌మెన్**

మైనార్టీ గురుకులంలో మైనర్ బాలికపై అత్యాచార యత్నం

నిందితున్ని కఠినంగా శిక్షించాలి

తల్లిదండ్రుల ఆవేదన

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారగొండ వెంకటేష్ జనవరి 23:

మైనార్టీ గురుకులంలో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న కామాంధుడు కళ్ళు నెత్తికెక్కి ఇంటర్ చదువుతున్న బాలికపై అత్యాచారానికి ఒడిగట్టిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అందుకు సంబంధించిన వివరాల ప్రకారం కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కామపిశాచి అయిన మైనార్టీ గురుకులంలో వాచ్మెన్ గా పనిచేస్తున్న నిరంజన్ అనే వ్యక్తిపై 376 కేసు నమోదు చేసి నిందితున్ని ఈనెల 17న రిమాండ్ కు తరలించడం జరిగిందని నాగర్ కర్నూల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు.

# పారదర్శకంగా పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు ప్రత్యేక యాప్

**● జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) జనవరి 24:** రాబోయే పార్లమెంట్ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించి ప్రలోభాలను అరికట్టేందుకు కేంద్ర ఎన్నికల కమిషన్ ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్ మొబైల్ యాప్ ను మరింత ఆదునికరించినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. మంగళవారం కేంద్ర ఎన్నికల కమిషన్ నుండి దేశంలోని అన్ని రాష్ట్రాల ఎన్నికల ప్రధాన అధికారులు, జిల్లాల ఎన్నికల అధికారులు, నోడల్ అధికారులతో యాప్‌ను ఉపయోగించటంపై వీడియోకాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించారు. ఎన్నికల కమిషన్ సాంకేతిక అధికారి సంతోష్ ఫతారియ మొబైల్ యాప్ పనితీరు, ఉపయోగించే విధానాన్ని వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా నోడల్ అధికారులకు వివరిస్తూ యాప్ ను తెలంగాణ ఎన్నికల సందర్భంగా ప్రవేశ పెట్టడం జరిగిందని, అప్పుడు జిల్లా కమిటీ మాత్రమే లాగిన్ అయి సీజ్ చేసిన మొత్తాన్ని యాప్ లో నమోదు చేసేవారమన్నరు. ప్రస్తుతం ఈ యాప్ ను ఆధునీకరించి ఎఫ్.ఎస్.టి., సర్విలియన్ స్టాటిస్టికల్ టీం , ఇతర సీజర్ బృందాలు ఈ మొబైల్ యాప్ ను ఉపయోగించి ఎక్కడ తనిఖీలు చేస్తారో అక్కడే పట్టుబడిన డబ్బు, లిక్కర్, ఇతర సామాగ్రిని మొబైల్ యాప్ లో నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. మొబైల్ యాప్ లో ఫీడ్ చేసిన అనంతరం ఇది జిల్లా, రాష్ట్ర ఎన్నికల అధికారి, కేంద్ర ఎన్నికల అధికారుల పర్యవేక్షణలో ఉంటుందన్నారు. ఒకసారి సీజ్ చేసిన వివరాలు అదేరోజు రాత్రి 12 గంటల వరకు మాత్రమే మార్పు చేర్పులకు అవకాశం ఉంటుందని 12 తర్వాత రాష్ట్ర ఎన్నికల కమిషన్ పరిధిలోకి వెళ్ళిపోతుందనీ తెలిపారు. అంతకు ముందు పలుసార్లు రికార్డులు రాయడం, డబుల్ రికార్డులు కావడం వంటి సమస్యలు ఉండేవని ఇక ఈ యాప్ ద్వారా ఎలాంటి సమస్యకు చెక్ పెట్టినట్లు అయిందన్నారు. ఈ మొబైల్ యాప్ పై త్వరలో నోడల్ అధికారులకు డెమో క్లాస్ ఇప్పించి సమర్థవంతంగా ఉపయోగించే విధంగా తర్ఫీదు ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) సంచిత్ గంగ్వార్, డి.ఎస్పీ ఆనంద్ రెడ్డి, జిల్లా అధికారులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

# మహిళలు బాలికలకు భద్రత కల్పించేందుకే భరోసా కేంద్రం ఏర్పాటు

**● జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి**



**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) జి. శ్రీనివాస్ యాదవ్ జగత్ పల్లి జనవరి 23:** మహిళలు, బాలికలకు భద్రత కల్పించేందుకే భరోసా కేంద్రం ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి తెలిపారు. జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన భరోసా కేంద్రాన్ని ఆమె మంగళవారం సందర్శించారు. రాష్ట్రంలో మహిళలు బాలికల భద్రతకు రక్షణ కల్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వం భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసిందని ఫోక్సో అత్యాచార బాధితులకు అన్ని రకాల సేవలు ఒకే గొడుగు కింద అందించేందుకు కృషి చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఫోక్సో, అత్యాచార కేసుల బాధితులకు ప్రశాంతమైన వాతావరణం కల్పించి న్యాయ సలహాలతో పాటు సంపూర్ణ ఆరోగ్యాన్ని కలిగించేందుకు అన్ని విధాల చర్యలు చేపట్టినట్లు ఆమె తెలిపారు. లైంగిక దాడికి గురైన బాధితులకు భరోసా కేంద్రంలో మానసిక వైద్యుల చేత కౌన్సెలింగ్ ఇప్పించడం తోపాటు వారి కుటుంబ సభ్యులకు జరిగిన అన్యాయాన్ని విషదపరిచి మనోధైర్యాన్ని పెంపొందే విధంగా కౌన్సెలింగ్ ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో షీ టీం ఎస్సై ఇందిర, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ సాగర్ సిబ్బంది పాల్గొన్నారు.

# యువతకు స్ఫూర్తి నేతాజీ

**● నేతాజీకి భారతరత్న అవార్డు ఇవ్వాలి**

**● రాజా రామ్ ప్రకాష్, ప్రజా వాగ్గేయకారుడు**

**● టీజేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు**



**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) జి. శ్రీనివాస యాదవ్ జగత్ పల్లి జనవరి 23:** నేటి యువతకు నేతాజీ స్ఫూర్తిదాయకమని ప్రజావాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్ అన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127 వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో టీజేఏసీ ఆధ్వర్యంలో నేతాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అఖండ భారత జాతి కన్న మరో శివాజీ స్వాతంత్ర సమరయోధుడు దేశ స్వాతంత్ర సంగ్రామంలో కీలక భూమిక పోషించిన మరో శివాజీ సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. స్వాతంత్ర పోరాటంలోనూ కాంగ్రెస్ నాయకత్వంలోనూ ఎనలేని సేవలు చేసిన పోరాట పటిమతో బ్రిటిష్ సామ్రాజ్య వాదం పై రాజీలేని పోరాటం జరిపిన నేత సుభాష్ చంద్రబోస్ అని గుర్తు చేశారు. దేశం కోసం 11 సార్లు జైలు జీవితం అనుభవించిన దళపతి ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీని స్థాపించి సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుంచి తరిమి కొట్టవచ్చునని నమ్మినటువంటి ధీశాలి అతడన్నారు. ఈ మేరకు భారత ప్రభుత్వం ఆయనకు భారతరత్నను ప్రకటించి తగిన గౌరవం కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో కవి పండితుడు బూరోజు గిరి రాజా చారి, కౌన్సిలర్ బ్రహ్మం చారి, కవి శ్రేష్టుడు నాయకంటి నరసింహ శర్మ, వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు, కావలి బాలస్వామి నాయుడు, రజక సంఘం జిల్లా అధ్యక్షులు బండలయ్య (మాజీ సైనికుడు) పరమేశ్వర చారి, మాధవాచారి, సత్యం చారి, వేణు చారి, నందిమల్ల డప్పు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బాలికల బాధ్యతేలా.?

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారగొండ వెంకటేష్ జనవరి 23:**

మైనార్టీ గురుకులంలో వాచ్ మెన్ గా పనిచేస్తున్న కామాంధుడు కళ్ళు నెత్తికెక్కి ఇంటర్ చదువుతున్న బాలికపై అత్యాచారానికి ఒడిగట్టిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అందుకు సంబంధించిన వివరాల ప్రకారం కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కామపిశాచి అయిన మైనార్టీ గురుకులంలో వాచ్మెన్ గా పనిచేస్తున్న నిరంజన్ అనే వ్యక్తిపై 376 కేసు నమోదు చేసి నిందితున్ని ఈనెల 17న రిమాండ్ కు తరలించడం జరిగిందని నాగర్ కర్నూల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. సంఘటన జరిగి వారం రోజులు కావస్తున్న ఈ విషయాన్ని గోప్యంగా ఉంచడం వెనక పలువురు చర్చించుకుంటున్నారు. ఇంటర్మీడియట్ చదువుతున్న పదహారేళ్ల మైనర్ బాలికపై కామంతో అత్యాచారం చేయడమే కాకుండా, మైనర్ బాలికకు మాయమాటలు చెప్పి ప్రేమ పేరుతో వెంటపడి అదే పాటశాలలు గదులు బాలికను శారీరకంగా వాడుకోవడంతో చివరికి విద్యార్థి గర్భం దాల్చిన విషయాన్ని ఆలస్యంగా తెలవడం జరిగింది. నిరంజన్ కు సహకరించిన వ్యక్తి ఇద్దరు కలిసి పాఠశాల నుండి కావడం జరిగిందన్నారు. విషయం తెలుసుకుని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. వాచ్మెన్ గా పనిచేస్తున్న నిరంజన్ ఓ రాజకీయ పార్టీలో ఉంటూ మైనార్టీ గురుకులంలో వాచ్మెన్ గా పనిచేస్తున్నాడు. అతనికి గత కొంత కాలంలోనే రెండు పెళ్లిళ్లు అయినట్లు స్థానికులు ద్వారా తెలిసింది. కామపిశాషంతో విద్యార్థిపై లైంగిక దాడులకు పూనుకున్న నిరంజన్‌తో పాటు మరో వ్యక్తి సహకరించిన వారిని కఠినంగా శిక్షించాలని పలువురు డిమాండ్ వ్యక్తం చేస్తున్నారు. మైనర్ బాలిక అను వైద్యం పరీక్షలు నిమిత్తం ఆస్పత్రికి తరలించడం జరిగిందన్నారు. ఇలాంటి కామపిశాచిలను నడిరోడ్డుపై శిక్షించాలని, ఇలాంటి సంఘటన పునరుత్వం కాకుండా చట్టపరమైన శిక్ష వేస్తూ బహిరంగంగా వారిని ఉరితీయాలని ఆయా కుల సంఘాలు, విద్యార్థి సంఘాలు, ప్రజాప్రతినిధులు, మేధావులు తీవ్రంగా ఖండిస్తున్నారు.

## ప్రజా భవన్‌లో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) జి. శ్రీనివాస్ యాదవ్ జగత్ పల్లి జనవరి 24:**

వనపర్తి పట్టణంలోని ప్రజా భవన్ (ఎమ్మెల్యే క్యాంపు)లో మంగళవారం భారత స్వాతంత్ర సమర యోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతిని ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణ కౌన్సిలర్లు నాయకులు సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆజాద్ హిందు ఫౌజు దళపతి నేతాజి అఖండ భారత జాతి కన్న మరో శివాజి స్వాతంత్ర సమరయోధుడు దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో కీలక భూమిక పోషించిన మరో శివాజీ యువ భారతానికి ఆదర్శంగా నిలిచిన భారత జాతీయవాది స్వాతంత్ర పోరాటంలో నూ కాంగ్రెస్ నాయకత్వం లోనూ ఎనలేని సేవలు చేసిన పోరాట పటిమ నటువంటి దిగ్గజం బ్రిటిష్ సామ్రాజ్యవాదం పై రాజీలేని పోరాటం జరిపిన నేత సుభాష్ చంద్రబోస్ దేశం కోసం 11 సార్లు జైలు జీవితం అనుభవించిన దళపతి నేతాజీ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీని నేత సుభాష్ చంద్రబోస్ స్థాపించాడు. 1945 ఆగస్టు 18న జపాన్ నుంచి రష్యాకు వెళుతుండగా జరిగిన విమాన ప్రమాదంలో సుభాష్ చంద్రబోస్ దుర్మరణం పాలయ్యారు అనేది నేటికీ మిస్టరీగానే మిగిలింది అని తెలియజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ వెంకటేష్ పట్టణ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు ప్రభ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన తహసీల్దార్

- సామాజిక స్పృహలో ఎనలేని కృషి చేసేవి పత్రికలే
- తహసిల్దార్ బి.వెంకటేశ్వర్లు



**(నేటి ఫోకస్ న్యూస్)ప్రతినిధి మాగి ముఖేష్,మధిర జనవరి 23:** సమాజంలో రుగ్మతలను, సమస్యలను రూపుమాపి వెలుగును ప్రసాదించే సాధనాలు పత్రికలే అని మధిర తహసిల్దార్ బి.వెంకటేశ్వర్లు అన్నారు.మంగళవారం నాడు మధిర తహసిల్దార్ కార్యాలయంలో వేముల నవీన్ కుమార్ ఆర్.సి ఇన్చార్జిగా నేతృత్వం వహించే తెలుగు ప్రభ దినపత్రిక క్యాలెండర్ ను మధిర తహసిల్దారు.బి.వెంకటేశ్వర్లు చేతులమీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఉన్న అనేక సమస్యలను రుగ్మతలను రూపుమాపటానికి పత్రికల కృషి ఎనలేనిదని అన్నారు.ఇంకా సమాజంలో ఉన్న అనేక రకాల మూఢనమ్మకాలను, అపోహలను,సమాజంలో ఉన్న అనేక రకాల సమస్యలను వెలికి తీయడానికి పత్రికలు దోహదపడాలని ఆయన కోరారు.తెలుగు ప్రభ ఆర్సి ఇంచార్జ్ వేముల నవీన్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో ఉన్న సమస్యలను వెలికి తీయటానికి తమ పత్రిక ద్వారా తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.తెలుగు ప్రభ దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణకు వచ్చిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ క్యాలెండర్ ఆవిష్కరణలో జనంసాక్షి ఆర్సి ఇంచార్జ్ ముువ్వా రామకృష్ణ,కెరటం ఆర్సి ఇంచార్జ్ పళ్ళబోతుల ప్రసాద్,మన తెలంగాణ టౌన్ రిపోర్టర్ జగదీష్,అక్షర విజేత రూరల్ రిపోర్టర్ గోపి, సర్వేయర్ ఉషారాణి,మరియు నల్లమల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి నిర్వహించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి







**మిర్యాలగూడ జనవరి : 23 (నేటి ఫోకస్ న్యూస్) :** నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని గాంధీనగర్ మరియు ఎ.ఐ.యఫ్.బి కార్యాలయం నందు వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించిన మిర్యాలగూడ శాసనసభ్యులు గౌ,, శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారి చరిత్ర ఎంతో మంది యువతకు స్ఫూర్తి అన్నారు.భారత స్వాతంత్ర్య సమరయోధుడు. ఒకవైపు గాంధీజీ మొదలైన నాయకులందరూ అహింసావాదం తోనే స్వరాజ్యం సిద్ధిస్తుందని నమ్మి పోరాటం సాగిస్తే బోస్ మాత్రం సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుంచి తరిమి కొట్టవచ్చునని నమ్మి, అది ఆచరణలో పెట్టిన వాడు. నాకు రక్తం ఇవ్వండి నేను మీకు స్వాతంత్ర్యం ఇస్తాను అనే నినాదంతో ఎంతో ఉంది యువతను స్వాతంత్ర ఉద్యమం వైపు నడిపించి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసిన మహానేత మన నేతాజీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి.యల్.అర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# మల్లు రవిని సన్మానించిన సతీష్ యాదవ్

**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్):** మాజీ ఎంపీ ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి డాక్టర్ మల్లు రవిని హైదరాబాద్ లోని తన నివాసంలో కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్, అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్ ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనకు ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా ఎంపిక చేయడం పట్ల ఆయన సన్నిహితులు హర్షాతిరేఖాలు వ్యక్తం చేశారు. ఇందులో భాగంగానే నాగర్ కర్నూల్ మాజీ పార్లమెంట్ సభ్యుడిగా మల్లు రవికి వనపర్తిలో చాలామంది సుపరిచితులు ఉండడం తెలిసిందే.



# ఆదరణ సేవ ఫౌండేషన్‌కి 50 కేజీల బియ్యం వితరణ

- ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన

**ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి హరిణి**

**(నేటి ఫోకస్ ప్రతినిధి) మాగి ముఖేష్,మధిర జనవరి 23:** మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ కి చింతకాని మండలం నరసింహపురం గ్రామానికి చెందిన కిలారు భవ్య మరియు కుటుంబ సభ్యులు 50 కేజీలు బియ్యం అందజేసినారు.ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి హరిణి భవ్య కుటుంబ సభ్యులకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



## పెండింగ్ పనులను సత్వరమే పరిష్కరించాలి..



**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)జనవరి 23:** పట్టణ కేంద్రంలో ఉన్న తొర్రూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో, తొర్రూరు మున్సిపల్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలు అంశాలపై, పలు సమస్యలపై ఈ సమావేశంలో చర్చించారు. ముఖ్యంగా ఈ సమావేశంలో తొర్రూరు పట్టణ కేంద్రంలో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్లు, కరెంటు సమస్యలపై, కుక్కల నివారణ చర్యలపై, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీపై,పెండింగ్ పనులపై ముఖ్యంగా ఈ సమావేశంలో చర్చించారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ..తొర్రూర్ పట్టణ కేంద్రంలో ఉన్న పెండింగ్ పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.తొర్రూర్ పట్టణ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేసి మరింత అభివృద్ధి చేస్తాం అన్నారు.ప్రజలకు ఎల్లపుడూ అందుబాటులో ఉండాలని అధికార్లను సూచించారు.ప్రజల మీద భారం పడే ఏ ఒక్క పని కూడా చేయొద్దు అని అధికారులను సూచించారు.తొర్రూరు మున్సిపాలిటీ కేంద్రాన్ని రాష్ట్రంలో ఒక మోడల్ మున్సిపాలిటీగా అభివృద్ధి చేసేందుకు అధికారులందరూ ముందుండి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్, అన్ని వార్డుల,వార్డు సభ్యులు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రులు తమ ఓటు హక్కును నమోదు చేసుకోండి

- బోనకల్ మండలం తాహాసిల్దార్ అనిశెట్టి పున్నంచందర్

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు జనవరి 23:** త్వరలో జరుగబోయే వరంగల్ ఖమ్మం నల్లగొండ శాసన మండలి ఎన్నికల్లో పట్టభద్రులు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని తాహాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ పేర్కొన్నారు.మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లడుతూ మండల వ్యాప్తంగా గతంలో 1971 మంది ఓటును నమోదు చేసుకున్నారని నేటి వరకు 649 మంది కొత్తగా ఓటు కోసం నమోదు చేసుకున్నట్లు తెలిపారు.2020 నవంబర్ లోపు డిగ్రీ లేదా డిగ్రీకి సమానమైన డిప్లొమా కోర్స్‌లు పూర్తి చేసుకొన్న వారు తమ ఓటును సమీప మండల తహశీల్దార్ కార్యాలయం కానీ స్థానిక బూతు లెవల్ అధికారి వద్ద ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు.ఫిబ్రవరి నెల 6వ తేదీ వరకు ఓటరు నమోదు కార్యక్రమం వుంటుందని అన్నారు.దూర ప్రాంతాల్లో వున్న గ్రాడ్యుయేట్‌లు ఆన్‌లైన్ ద్వారా కూడా నమోదు చేసుకోచ్చునని తెలిపారు.తమ ఓటు హక్కు నమోదు చేసుకునేందుకు డిగ్రీ మెమో లేదా ప్రొవిజినల్ సర్టిఫికెట్,ఆధార్ కార్డు,ప్రస్తుత కలర్ ఫోటో జత చేసి సమర్పించాలని స్పష్టం చేశారు.



# యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

- యువశక్తి ఫౌండేషన్‌ను అభినందించిన గ్రామ ప్రజలు



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ జనవరి 24:** ఖిల్లా గణపురం మండల కేంద్రంలో కుమ్మరి గేరి ఆంజనేయస్వామి దేవాలయం ప్రాంగణంలో 500 సంవత్సరాల క్రితం జరిగిన రామ మందిర నిర్మాణంలో వేలమంది ప్రాణత్యాగాలు కోల్పోయిన కర సేవకుల జ్ఞాపకార్థం సందర్భంగా యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్ఎల్ మురళీకృష్ణ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈరోజు దేశంలో జరిగిన బల రామ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ఈ పుణ్య కార్యక్ర మం లో గ్రామ యువకులు పెద్దలు రక్తదానం శిబిరంలో పాల్గొనడం జరిగింది. దాదాపు 50 యూనిట్ల రక్తదానం చేసి రెడ్ క్రాస్ సొసైటీ కి ప్రభుత్వ హాస్పిటల్ కి అప్పగించడం జరిగింది. రక్తదానం మహాదానం. రక్తదానం చేయడం ఒక నిండు ప్రాణాన్ని కాపాడడం అనేది పుణ్య కార్యక్ర మమని సున్నతి మురళీకృష్ణ మరియు ఆలయ కమిటీ సభ్యులు, తెలియజేశారు. గ్రామం కాగితల మధు యువకుడు యువశక్తి ఫౌండేషన్ స్థాపించి రక్తదానాలు చేపిస్తూ ఒక నిండు ప్రాణాలను కాపాడుతున్నందుకు గ్రామ ప్రజలు యువశక్తి ఫౌండేషన్‌ని అభినందించడం జరిగింది. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

# ప్రథమ చికిత్సలో గ్రామీణ వైద్యుల పాత్ర ఎనలేనిది

- పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే ఝాన్సీ యశస్విని రెడ్డి
- ఆర్.ఎం.పి పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ తొర్రూరు మండల క్యాలెండర్ ఆవిష్కరణ



**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)జనవరి 23:** గ్రామీణ వైద్యులు ప్రథమ చికిత్స చేస్తూ ఎంతోమంది ప్రాణాల రక్షణలో కీలకపాత్ర వహిస్తున్నది గ్రామీణ వైద్యులని.. గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతానని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే ఝాన్సీ యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో ఆర్ఎంపి పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ తొర్రూర్ మండల శాఖ 2024 నూతన క్యాలెండర్ ను మండల అధ్యక్షుడు ధర్మారపు హనుమంతు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొని క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ వైద్యుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాలలో ఆర్ఎంపిపీ ఎంపీల సేవలు మరిచిపోలేనివని... ప్రథమ చికిత్సలో గ్రామీణ వైద్యులదే కీలక పాత్ర అని కొనియాడారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నపురపు వెంకన్న గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మన్నెం వెంకన్న గౌరవ అధ్యక్షులు సింగారపు భీమయ్య, ప్రధాన కార్యదర్శి శీలం రవీందర్, కోశాధికారి బైరి శంకరయ్య, ఉపాధ్యక్షులు గడ్డం రాజమౌళి, ఎం. యాకయ్య, పీ. అనిల్, ఎండి నజీర్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ నియోజకవర్గం పట్టణ అభివృద్ధికి కృషి చేయాలి



**మిర్యాలగూడ జనవరి : 23 (నేటి ఫోకస్ న్యూస్)**
మిర్యాలగూడ పట్టణంలో ఉన్నటువంటి సమస్యల పరిష్కారంకై అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్ష పదవి కొనసాగింపు పై చర్చించుటకు కాంగ్రెస్ పార్టీ వార్డ్ కౌన్సిలర్లు ఇన్చార్జులు సమావేశం కావడం జరిగింది. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడిగా నూకల వేణుగోపాల్ రెడ్డి కొనసాగించాలని కౌన్సిలర్లు ఇన్చార్జిలు ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది. పట్టణ సమస్యలపై పూర్తి పట్టు ఉన్నటువంటి నూకల వేణుగోపాల్ రెడ్డి అధ్యక్షుడిగా ఉండటం రాబోయే పార్లమెంటు ఎలక్షన్లో మరియు మునిసిపల్ ఎలక్షన్లో కాంగ్రెస్ జెండా ఎగవేయడానికి మార్గం సుగుమం అవుతుందని మున్సిపల్ కౌన్సిలర్లు ఇన్చార్జిలు ఏకగ్రీవంగా ఆమోదించడం వల్ల వివాదానికి తెరదించినట్లు అయిందని, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడిగా నూకల వేణుగోపాల్ రెడ్డిని పరిగణించాలని పార్టీ పెద్దలకు తెలియపరచుటకు తీర్మానించడం అయినది. పార్టీలకతీతంగా పట్టణంలో ఉన్న సమస్యలను సమిష్టిగా చర్చించుకుని మున్సిపల్ కౌన్సిల్లో పరిష్కారమయ్యే దిశగా చర్చించి రాబోయే ఎన్నికల్లో 48 వార్డుల మున్సిపల్ స్థానాలను గెలుచుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శంకర్ నాయక్ మరియు పెద్దలు కుందూరు జానా రెడ్డికి, జిల్లా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డికి విన్నవించుకుంటూ ఏకగ్రీవ తీర్మాన పత్రాలను వారికి పంపించడం జరిగింది. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో నల్గొండ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని మన మిర్యాలగూడ నియోజకవర్గం నుంచి అత్యధిక మెజార్టీని అందివ్వాలని ప్రతి ఒక్కరం సమిష్టిగా కృషి చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అందరూ కౌన్సిలర్లు ఇన్చార్జిలందరూ పాల్గొనడం జరిగింది.

## సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి



**ఉమ్మడి అమ్రాబాద్ మండలం ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) జనవరి 23**
అమ్రాబాద్ మండలంలోని మన్ననూరు గ్రామంలో సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి కార్యక్రమాన్ని గ్రామంలోని ఓం చౌరస్తా వద్ద నిర్వహించారు. సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సలహాదారు నరేందర్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)జనవరి 23:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహాదారుగా నియమితులైన మహబూబాద్ మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డిని మంగళవారం హైదరాబాదులో పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఆరు గ్యారెంటీ ల పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని కోరారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తామని తెలిపారు. కలిసిన వారిలో టిపిసిసి కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ ఎన్. ప్రవీణ్ రావు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సలహాదారులుగా నియమతులైన కాంగ్రెస్ పార్టీ నాయకులకు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే



**అచ్చంపేట నియోజకవర్గ (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)**
**ఆర్ భరత్ జనవరి 23**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ, సలహాదారులుగా నియమితులైన సలహాదారులుగా నియమితులైన శ్రీ డాక్టర్ మల్లు రవి, ప్రోటోకాల్ ప్రజా సంబంధ సలహాదారులు అనియమితులైన హార్కర వేణుగోపాలరావులను హైదరాబాదులోని వారి నివాసానికి వెళ్లి కాలువలు కప్పి పూలే ఒక అందజేసి హృదయపూర్వక అభినందనలు తెలిపిన అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ.